

కేసముద్రం మార్కెట్ వెలుపల బారులు తీరిన ధాన్యం ట్రాక్టర్లు

మార్కెట్ ఆదాయానికి గండి

'బయట' ఖరీదులతో నష్టపోతున్న రైతులు

- తరుగు, కూలీ చార్జీలు, కమీషన్ పేరుతో దోపిడీ
- సీజన్‌లో భారీ రాబడులను ఆసరా చేసుకొని దందా
- కార్మికులకు చార్జీల చెల్లింపులపై ఆందోళన

కేసముద్రం, మే 4 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు ఈ ధాన్యం సీజన్లో నిత్యం వేలాది బస్తాల రాబడులు కొనసాగుతూ.. తూకాలు, నగదు చెల్లింపులకు చాలా సమయం పడుతోంది. ఇదే అదనుగా భావించిన కొంతమంది వ్యాపారులు మార్కెట్ బయట రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు. మార్కెట్ ధర, లేదంటే అంతకంటే అధికంగానే ధర పెడుతామని చెబుతోండడంతో కొందరు రైతులు నేరుగా వ్యాపారికే విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. అయితే రైతుకు తెలియకుండా తరుగు, కూలీ చార్జీలు, కమీషన్ల పేరుతో నగదులో కోతలు పెడుతోండడంతో మార్కెట్ ధర కంటే తక్కువే రైతు చేతికి అందుతోంది.

ట్రాక్టర్ల ద్వారా ధాన్యం నేరుగా వేబ్రిడ్జి కాంటాతో వ్యాపారి కొనుగోలు చేస్తున్నాడు. ట్రాక్టర్‌కు 30 నుంచి 40 కిలోల తరుగు కోత పెడుతోండడమే కాకుండా ధాన్యం తూకాన్ని బట్టి బస్తాలు లెక్కించి బస్తాకు హమాలీ, కూలీ, దడువాయి, ఇతర చార్జీలు వెరసి రూ.20 చొప్పున కోత విధిస్తున్నారు. వాస్తవానికి ట్రాక్టర్ ద్వారా నేరుగా వ్యాపారి వద్ద హైడ్రాలిక్ లిఫ్ట్ ద్వారా ధాన్యాన్ని వ్యాపారికి రైతు ఇచ్చేస్తాడు. ధాన్యం బస్తాల్లోకి నింపడం, కుట్టడం, తూకం వేయడం, రవాణా చేయడం లాంటివి లేకుండానే వీటన్నింటికి చార్జీలను రైతుకు చెల్లించే నగదులో మినహాయిస్తున్నారు. ఇలా మినహాయించిన చార్జీలను సంబంధిత కార్మికులకు చెల్లించడం లేదనే వివాదం కొద్దిరోజులుగా కొనసాగుతోంది. మరోవైపు నగదు చెల్లింపుల్లో నూటికి రూ.2 నుంచి రూ.3లు కమీషన్ కట్ చేసుకొని రైతుకు ఇస్తున్నారు. అంతేకాకుండా 10 నుంచి 15 రోజుల వాయిదాను రైతు అంగీకరిస్తే కొంత అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా మార్కెట్ నిబంధనలకు వ్యతిరేకంగా రైతు నగదుకు భద్రత లేకుండా కొనసాగుతోంది.

మార్కెట్ ఫీజు ఎగవేత..

నిత్యం వేల క్వింటాళ్లు మార్కెట్ బయట వ్యాపార సంస్థల వద్ద కొనుగోళ్లు చేస్తోండగా, సరుకు విలువలో ఒక శాతం మార్కెట్‌కు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. వ్యాపారి ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలనుకుంటే 'ఎక్స్‌పోర్ట్ పర్మిట్' కోసం మార్కెట్ వెలుపల జరిపిన కొనుగోళ్ల వివరాలను అందజేస్తున్నారు. లేదంటే ఎలాంటి వివరాలు మార్కెట్‌కు ఇవ్వకుండా మార్కెట్ ఫీజు ఎగవేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వాస్తవానికి వ్యాపారి వద్ద మార్కెట్ ఫీజు (రాస్తామాల్) వసూలు చేసేందుకు మాన్యువల్ తక్‌పట్టీల పుస్తకం ఉండాలి. ఈ తక్‌పట్టీల్లో దడువాయి తూకం వివరాలను నమోదు చేయాల్సిఉంది. అయితే ఎలాంటి తక్‌పట్టీలు లేకుండానే తూకాలు వేస్తున్నారు. ఇలా సగానికి సగం సరుకు మార్కెట్ బయటే కొనుగోళ్లు జరుపుతోండడంతో ఈ-నామ్ మార్కెట్ ప్రాధాన్యతను కోల్పోతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత మార్కెట్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి మార్కెట్ బయట కొనుగోళ్లను నివారించి ధాన్యా న్ని మార్కెట్లోనే విక్రయించుకునేలా చర్యలు తీసుకొని రైతులు నష్టపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

బయట ఎవరూ విక్రయించవద్దు..

- అమరలింగేశ్వర్‌రావు, కేసముద్రం మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి

రైతులు మార్కెట్లోనే తమ సరుకును విక్రయించాలి. బయట విక్రయించడం వల్ల మార్కెట్ ఎలాంటి బాధ్యత వహించదు. వ్యాపారులు బయట కొనుగోళ్లకు రాస్తామాల్ వివరాలను తప్పనిసరిగా ఇవ్వాలి. రైతులకు నగదు కాకుండా అదే తేదితో సమీప బ్యాంకుకు చెందిన చెక్కు ద్వారానే చెల్లింపులు చేయాలి.

పేదలకు అండగా కాంగ్రెస్ జెండా

- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్



జర్పులతండాలో మాట్లాడుతున్న జాటోతు రామచంద్రునాయక్

మరిపెడ రూరల్, మే 4 : రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శనివారం ఎడ్జర్ల, గుర్రప్పతండా, బాల్నిధర్మారం, తండా ధర్మారం, పురుషోత్తామాయగూడెం,గాలివారిగూడెం, అబ్బాయిపాలెం గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సభల్లో ఆయన ప్రసంగించారు. పేదలకు అండగా.. కాంగ్రెస్ జెండా అన్నారు. ప్రతీ కార్యకర్త సిపాయిలా పనిచేసి రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. ఎడ్జర్లలో మహిళలతో మాట్లాడి, ఎమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికలు తర్వాత ఆరోగ్యశ్రీ కార్డులు, మహిళలకు రూ.25 వందల పెన్షన్, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. పేదలకు నియోజకవర్గానికి 35వందల ఇండ్లు వచ్చాయని అవి త్వరలో పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్ రూ.7లక్షల కోట్లు అప్పులు చేశాడని, వాటికి వడ్డీలే కడుతున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లీ రఘువీరారెడ్డి, జిల్లానాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, నూకల శ్రీరంగారెడ్డి, మల్లికంటి రాజు, మధుసూదన్, విజయ్, నాగన్న పాల్గొన్నారు.

మానుకోటలో కాంగ్రెస్‌దే విజయం

సీరోలు : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే విజయమని ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. చింతపల్లిలో మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మానుకోట సెగ్మెంట్ నుంచి మాజీకేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం చింతపల్లి, కాంపల్లి గ్రామాలకు చెందిన 35 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో సీరోలు, కురవి మండలాల పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, అంబటి వీరభద్రం, నూకల శ్రీరంగారెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, కొప్పుల వెంకట్‌రెడ్డి, జెరిపోతుల రంగన్న, పులసాని అభి, మాజీ ఎంపిటీసీ చందులాల్, మాజీ సర్పంచ్ తలకొప్పుల చంద్రయ్య పాల్గొన్నారు.

బలరాంనాయక్ గెలుపునకు కృషి చేయాలి

- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, మే 4 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపునకు ప్రతీకార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కంబాలపల్లిలోఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని అమలు చేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపిస్తే మానుకోట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, చీరిక ఉపేందర్‌రెడ్డి, వేణురెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



కంబాలపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భూక్య మురళీనాయక్



కొడకండ్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కొడకండ్ల మండలంలో విస్తృత ప్రచారం

7

పిడుగుపడి యువకుడి మృతి

- బయ్యారం మండలం లక్ష్మీపురంలో ఘటన



సుమన్(ఫైల్)

బయ్యారం, మే 4 : పిడుగుపాటుకు గురై ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లక్ష్మీపురంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొడుగు లక్ష్మయ్యాపొట్టెమ్మ దంపతుల కుమారుడు సుమన్ (26) తనకున్న వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటసాగు చేస్తున్నాడు. రోజు వారి మాదిరిగా చేను పనులు ముగించుకొని, శనివారం సాయంత్రం ఆయన తన ఇంటికి బయలు దేరగా.. ఒక్కసారిగా ఈదురుగాలు, ఉరుములు, మెరుపులతో కూడా వర్షం పడింది. ఈ క్రమంలో దారిలోనే సుమన్ మెడపై పిడుగుపడటంతో కుప్పకూలిపోయాడు. చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తం సుమన్‌ను వెంటనే ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు సుమన్‌కు భార్య పవన్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలి

- పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్

- 8లో..

శనివారం ఉష్ణోగ్రత | గరిష్ఠం : 46.0°C | కనిష్ఠం: 27.5°C

నేడు నీట్

- మానుకోట పట్టణంలో రెండు సెంటర్లు ఏర్పాట్లు
- హాజరుకానున్న 699 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న నీట్ సిటీ కోఆర్డినేటర్ కల్యాణ్‌కుమార్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మే 4 : జిల్లా కేంద్రలో ఆదివారం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మానుకోట సిటీ కోఆర్డినేటర్ కల్యాణ్‌కుమార్ శనివారం తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని రెండు సెంటర్లలో నేడు పరీక్ష ఉంటుందని వివరించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ అర్హత పరీక్షకు 669 మంది విద్యార్థులు హాజరుకానుండగా, రెండుసెంటర్లు ఏకశిలా ఏంజిల్స్ హైస్కూల్ సెంటర్-576, మహర్షి విద్యాలయ సెంటర్-123 మందిని కేటాయించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల (200 నిమిషాలు)వరకు నిర్వహించనున్న పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను సెంటర్‌లోకి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. అన్ని రూముల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ప్రతీ గదిలో 24 మంది విద్యార్థులను అలాట్ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిమిషం ఆలస్యమైనా ప్రవేశం లేదన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్, బంగారు ఆభరణాలు, బ్యాగు లు, డబ్బులు కూడావెంట తీసుకురావొద్దని సూచించారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని కల్యాణ్‌కుమార్ సూచించారు.

పారిశుధ్య డ్రైవర్లకు అందని వేతనాలు

- మూడు మాసాలుగా జీతాలు లేక పస్తులు
- దీనావస్థలో 163 మంది డ్రైవర్ కం ఓనర్లు
- కమిషనర్ స్పందించాలని వేడుకోలు





నగరంలో పని చేస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులు

వరంగల్ కార్పొరేషన్, మే 4 : గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే స్వచ్ఛ ఆటో డ్రైవర్లకు మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. దీంతో వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గతంలో క్రమం తప్పకుండా నెలవారి జీతా లు బ్యాంకులలో జమ అయ్యేవని, ఇప్పుడు సక్రమంగా జీతాలు రాక తమ జీవి తాలు అగమ్యగోచరంగా మారాయని మనోవేదనకు గురవుతున్నారు. ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు మూడు మాసా ల డబ్బులు నేటికీ అందలేదని ఆరోపిస్తు న్నారు. దీనిపై సం బంధిత అధికారులకు ఎన్నిసార్లు కలిసి విన్నవించినా కాల యాపన చేస్తున్నారని మండిపడుతున్నారు.

163 మందికి అందని జీతాలు

వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కాలనీల నుంచి స్వచ్ఛ ఆటోల ద్వారా చెత్త సేకరించేందుకు ఓనర్ కం డ్రైవర్లు 163 మంది పని చేస్తున్నారు. వీరికి నగర పాలక సంస్థ కాంట్రాక్టర్ నుంచి ఒక్కరికి నెలకు రూ.15వేల జీతంతో పాటు రూ.4వేల ఇతర అలవెన్స్‌లు ఇస్తు న్నారు. అందరికీ కలుపుకుని ప్రతీ నెల రూ.30.96లక్షలు చెల్లించాల్సి ఉంది. ఇప్ప టికే మూడు మాసాలకు గాను ఒక్కొక్కరికి రూ.57వేలు రావాల్సి ఉందని వెల్లడిం చారు. జీతాలు రాకపోవడంతో ఇల్లు గడవకపోవడంతో పాటు స్వచ్ఛ ఆటోల నెల వారి కిస్తీలు నిలిచిపోయాయని వాపోయారు. కొన్ని వాహనాలు వడ్డీ వ్యాపారులు, ఫైనాన్స్ కంపెనీలు లాక్కు ని వెళుతున్నారని అసహనం చేస్తున్నారు. సంబంధిత అధికారులను అడిగితే బ్యాంకులో చెక్కు వేశామని, డబ్బులు జమవుతున్నాయని జాప్యం చేస్తున్నట్టు చెప్పారు.

కాగా, తమకు సక్రమంగా జీతాలు వచ్చే విధంగా కమిషన్ చొరవ చూపాలని స్వచ్ఛ ఆటోల సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల ఎన్నికైన డ్రైవర్ల సంఘం, కార్మిక సంఘాలు సైతం స్పందించడం లేదని ఆరోపిస్తు న్నారు. లేదంటే ఆటోల బంద్ పాటించి కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

మిర్చి రైతు విలవిల..!

- ఈ ఏడాది భారీగా పడిపోయిన ధరలు
- పట్టించుకోని మార్కెటింగ్ అధికారులు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

ఈ ఏడాది మిర్చి పంట రైతులకు కన్నీళ్లు తెప్పి స్తోంది. గతేడాది మిర్చి పంటకు భారీగా మద్దతు ధర లభించింది. ఇక ఉమ్మడి వరంగల్‌లోనే ప్రత్యే కంగా సాగు చేసే చపాట (టమాట) రకం మిర్చికి అత్యధికంగా క్వింటాల్‌కు రూ.95వేల వరకు ధర దక్కింది. మిగతా వివిధరకాల మిర్చికి కూడా ఆశిం చిన దానికంటే అధికంగా ధరలు రావడంతో రైతు లు ఈ ఏడాది కూడా మిర్చి సాగుకే మొగ్గు చూపా రు. అయితే ఈ ఏడాది వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి ధరలు భారీగా పడిపోవటంతో రైతులు ఆందోళనచెందుతున్నారు. మార్కెట్‌లో వ్యా పారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు కొను గోలుచేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం, మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్‌లో ఉన్న ధర వరంగల్ మార్కెట్‌లో లేకపోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అయితే గత ఏడాది వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో టమాట మిర్చి క్వింటాలుకు రూ.95వేలకుపైగా ధర పలికింది. కానీ ఈ సీజన్‌లో రూ.18వేల నుంచి రూ.40వేలు వరకే ధర రావటంతో ఎన్నో ఆశలతో టమాట మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

అలాగే అత్యధికంగా రైతులుసాగుచేసే తేజరకం మిర్చికి గతేడాది రూ.25వేల అత్యధిక ధర పలకగా ప్రస్తుతం రూ.13వేల అత్యధికంగా అమ్ముకోవాల్సి వస్తోంది. వండర్‌హాట్‌రకానికి గతేడాది రూ.42వేలు ధర ఉండగా ఈసారి కేవలం రూ.22వేలు మాత్ర మే పలుకుతోంది. 341రకం మిర్చి ధర గతేడాది రూ.23వేలు ఉండగా, ఈసారి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు అమ్మకాలు చేస్తున్నారు. 5531 రకం మిర్చికి గతేడాది రూ.25వేలు ప్రస్తుతం రూ.8 వేల నుంచి రూ.11వేల ధరే పలుకుతోంది. సింగల్ పట్టీ రకం మిర్చి గతేడాది రూ.45వేల వరకు ధర పలకగా ఈసారి కేవలం రూ.22వేలు అత్యధికంగా ధర ఉంది. దీపిక మిర్చి గతేడాది రూ.25వేల వరకు ధర పలకగా రూ.12వేలకు కూడా ఎవరు కొనే పరి స్థితి లేదు. ఇలా అన్ని రకాల మిర్చి ఉత్పత్తులకు ధరలు పడిపోయాయి. దీంతో దిక్కుతోచని రైతులు మాత్రం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ కు మొగ్గు గిట్టుబాటు ధర వచ్చినప్పుడే మిర్చిని విక్రయించు కునేందుకు కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు.

కోల్డ్ సోరేజీల్లో దోపిడీ..

కొంతకాలంగా అధిక లాభాలు వస్తుండటంతో రైతులు మిర్చి సాగుపై దృష్టిపెట్టారు. దీంతో ఎకరా నికి రూ.1.30లక్షల నుంచి రూ.1.50లక్షల వరకు పెట్టుబడి పెట్టి మిర్చి సాగు చేశారు. అయితే ఈ సారి ఆశించినస్థాయిలో మార్కెట్‌లో మిర్చి డిమాం డ్ లేకుండా పోయింది. ఎక్కువ మిర్చి మార్కెట్‌కు రావటంతో పాటు విదేశాల్లో కూడా మిర్చికి డిమాం డ్ లేకపోవటంతో మార్కెట్‌లో ఆశించిన స్థాయిలో మద్దతు ధరలు లభించటంలేదు. దీంతో మిర్చి రైతు లు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలకు తీసుకెళ్తున్నారు. వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 25స్టోరేజీలు ఉండగా, సుమారు 27.50లక్షలకు పైగా బస్తాలను నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. వీటిలో సుమారు 3.60లక్షలకు పైగా పసుపుతోపాటు ఇతర పంటలను నిల్వ చేసు కున్నారు. మిగతా 24లక్షల బస్తాలను శీతల గిడ్డం గుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉంది. అయితే ఈసారి నిల్వ కోసం మిర్చి బస్తాలు అధికంగా వస్తుండటంతో కోల్డ్ స్టోరేజీలను కొంతమంది అడ్తీదారులు తమ ఆధీనంలోకి తీసుకున్నా రు. అప్పటికే రైతులకు పెట్టుబడికి అడ్తీ దారులు సాయంచేశారు. దీంతో మార్కె ట్‌కు తీసుకవచ్చిన మిర్చిని ప్రస్తుతం ఉన్న తక్కువ ధరకు విక్రయించి, అడ్తీదారులు అప్పు తీర్చాలి. లేదం టే వారు సూచించిన కోల్డ్ స్టోరే జీల్లో మిర్చి బస్తాలను నిల్వ చేయాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో చాలా మంది రైతు లు తక్కువ ధరకే మిర్చిని అమ్ముకోవాల్సి వచ్చింద ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొందరు రైతులు చూపారు. గత కొన్నాళ్లుగా కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేసుకునే ఒక బస్తాకు రూ.160 వరకు కిరాయి చెల్లించారు. బీమా కోసం మరో రూ.8 వరకు వసూ ళ్లు చేసేవారు. రూ.168తో డిసెంబరు 31 వరకు ఒక బస్తా కోల్డ్ స్టోరేజీలో ఉండేది. అయితే ఈసారి కొం తమంది అడ్తీదారులు అడ్వాన్స్‌గా కోల్డ్ స్టోరేజీలను తమ ఆధీనంలో పెట్టుకోగా, మరికొందరు అడ్తీదా రులకే స్టోరేజీలున్నాయి. మొత్తంగా కోల్డ్ స్టోరేజీలు అడ్తీదారుల గుప్పెట్లోనే ఉన్నట్టు ప్రచారం జరుగు తోంది. గతంలో ఒక బస్తా స్టోరేజీకి రూ.160 ఉన్న ఫీజును ఏకంగా రూ.250 నుంచి రూ.300 వరకు పెంచి వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో బస్తాపై మిర్చి రైతుల నుంచి అదనంగా ఫీజుల పేరుతో రూ.90 నుంచి రూ.140 వరకు వసూలు చేస్తున్నారని రైతు లు పేర్కొంటున్నారు. కోల్డ్‌స్టోరేజీల్లో ఈ సీజన్‌లో 22లక్షల బస్తాల నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన సుమారు రూ.20కోట్లకు పైగా రైతుల నుంచి స్టోరేజీ ఫీజు పేరుతో అదనపు దోపిడీ చేస్తు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్లో మిర్చి పంటకు సగం కూడా ధర లేక దిగాలులో ఉన్న రైతులపై కోల్డ్ స్టోరేజీల్లో అదనపు వసూళ్లతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు.

రైతు గోస పట్టని అధికారులు..

ఇప్పటికే మిర్చి ధరలులేక పుట్టెడు దుఖంలో ఉన్న రైతులకు పెరిగిన కోల్డ్ స్టోరేజీ ఫీజుల ధరలు మరింతా భారాన్ని మోపుతున్నాయి. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో 27 శీతల గిడ్డంగులు ఉంటే వీటిలో కేవ లం తొమ్మిదింటిలోనే ప్రభుత్వ సబ్సిడీ అందుతుందని, మిగ తా వాటితో తమకు సంబంధం లేదని మార్కెటింగ్ అధికా రులు చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శీతల గిడ్డంగుల అనుమతుల సమయంలోనే ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మాత్రమే పరిగణనలోకి తీసుకో వాలనే నిబంధన ఉందని రైతులు పేర్కొంటున్నారు. అడ్తీదారుల గుప్పెట్లో ఉన్న కోల్డ్ స్టోరేజీల వైపు మార్కెటింగ్ అధికారులు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎర్రటి ఎండలో తాము పడుతున్న గోస అధికారులు పట్టించుకోవటం లేదని అన్నదాతలు వాపో తున్నారు. కోల్డ్ స్టోరేజీల ధరలను తగ్గించడంతో పాటు అధిక ఫీజు వసూలు చేసిన గిడ్డంగుల యాజమానులపై చర్యలు తీసుకోవాలని, వ్యాపారులు కుమ్మక్కై రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్న సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటి నుంచి రంగనాథుడి బ్రహ్మోత్సవాలు

- రామానుజ జయంతి వేడుకలు
- ముస్తాబైన 700 ఏళ్ల ఆలయం



రంగనాయక ఆలయం, మూలవిరాట్టు శ్రీరంగనాథుడు

హనుమకొండ కల్చరల్, మే 4 : హనుమకొండ బ్రాహ్మణవాడ రాగన్నదర్వా జలోని 700 యేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రంగనాయకస్వామి ఆలయ బ్రహ్మో త్సవాలు భగవత్ రామానుజుల తిరునక్షత్రోత్సవాలు ఆదివారం నుంచి ప్రారం భంకానున్నాయి. ఈ మేరకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబుచేశారు. తెలం గాణాలోనే అరుదైన రామానుజుల వారి సన్నిధిగా పేరున్న రంగనాథస్వామి ఆలయాన్ని ఆదివారం నుంచి అనేక మంది వైష్ణవ ప్రముఖులు, భక్తులు ఆలయాన్ని సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

తమిళనాడు ప్రాంతంలో ఎక్కువగా ఉండే ఆలయాల మాదిరిగా ఇక్కడి ఆలయంలో రంగనాథుడితోపాటు రామానుజులు మూలవరులుగా ఉండటం విశేషం. ఇక్కడి విగ్రహాలన్నీ ఏకశిలా నిర్మితాలే. మూలవిగ్రహం అయిన రంగ నాథస్వామి వారి మకరతోరణంపై ఎక్కడా లేని విధంగా దశవతారాలు దర్శన మిస్తాయి. ఆలయ గోపురం, సింహద్వారాలు, ఇతర ఆలయాలకు దీటుగా ప్రత్యేకంగా కనిపిస్తాయి. కాకతీయకాలానికి చెందిన రాతి కట్టడాలు ఇక్కడ కొన్ని కనువిందు చేస్తాయి. ఆలయం మొత్తం శిలా నిర్మితమైతే గోపురం మా త్రం సున్నపురాయి ఇటుకతో తయారైంది. ఇక్కడి స్వామివారు పిలిస్తే పలికి తమ కోరికలు ఈడేస్తారన్నది భక్తుల విశ్వాసం. హనుమద్గిరి రాజమందిర అని పిలిస్తే ఆ శబ్దం ద్వారా భగవంతుడు భక్తుల కోరికలు నెరవేరుస్తారన్నది విశ్వా సం. ప్రతీయేటా వైశాఖ పౌర్ణమికి ప్రత్యేక శత కలష క్షీరాభిషేకంతోపాటు ఆల య బ్రహ్మోత్సవాలు, రామానుజ జయంతి వేడుకలు జరగడం ఈ ఆలయం ప్రత్యేకత. ఆదివారం ఉదయం బిందె తీర్థం, అంకురారోహనం, ధ్వజారోహనంతో ప్రారంభమై రాత్రి 7గంటలకు రంగనాయస్వామి వారి కల్యాణం జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కలకోట రాఘవాచారి, నర్సింహాచారి తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగే వేడుకల పర్వంలో భాగంగా 12వ తేదీన రామానుజులకు వైభవంగా అష్టోత్తర శతకలష క్షీరాభిషేకంతో వేడుకలు ఆసాం తం కానున్నాయి. ఈ వేడుకల్లో సముద్రాల శఠగోపాచార్య, టీకే శ్రీనివాసన్, హైదరాబాద్‌కు చెందిన వంశీ కృష్ణమాచార్య, తిరువరంగం దాసా శేషాచార్య, వోలేటి రవికుమారాచార్య తదితర ప్రముఖులు ఆలయంలో జరిగే ధార్మిక ఉప న్యాసాల్లో పాల్గొంటారు.

భారత్‌కు మోదీ నాయకత్వం అవసరం


కాశిబుగ్గలో మాట్లాడుతున్న అరూరి రమేష్

- బీజేపీకి సంపూర్ణ మద్దతు అందించాలి
- మోదీ ఆశీస్సులతో వరంగల్ రూపు రేఖలను మారుస్తా..
- ఏకశిల పార్కులోని వాకర్స్‌తో బీజేపీ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్

హనుమకొండ టౌన్/బాలసముద్రం, మే 4 : దేశ ప్రజలు ప్రశాంతంగా బతుకుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే భారత్‌కు తిరిగి మోదీ నాయకత్వం అవసరమని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి హనుమకొండ ఏకశిలపార్కులోని వాకర్స్‌ను అరూరి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్‌ను మోదీ ప్రపంచంలోనే 5వ స్థాయికి తీసుకొచ్చాడని, మూడోసారి ఆశీర్వదించి మోదీని ప్రధాని చేస్తే దేశాన్ని ప్రపంచంలోనే 3వ ఆర్థిక శక్తిగా నిలబెడుతాడన్నారు. దేశం వైపు ఉగ్రవాదులు తొంగిచూడొద్దంటే మోదీని దేశ రక్షకుడిగా నియమించుకోవాలన్నారు. మోదీని విస్మరిస్తే కాంగ్రెస్ చేతిలో చిత్రహింసలు పడక తప్పదన్నారు.

కాంగ్రెస్ వస్తే కర్ఫ్యూలు, మత కల్లోలాలు, స్కామ్‌లు వెంటాడుతాయని, తద్వారా దేశ ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అరూరి హెచ్చరించారు. దేశంతోపాటు వరంగల్ బాగుపడాలంటే కమలం పువ్వుగుర్తుకు ఓటు వేయాలన్నారు. దేశ ప్రజలే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలు మోదీ కావాలని కోరుకుంటున్నారని, దేశంలో మోదీ వచ్చి వరంగల్‌లో మోదీ ప్రతినిధి లేకుంటే అభివృద్ధికి దూరమవుతామన్నారు. వరంగల్ నుంచి లోక్‌సభకు తనను పంపిస్తే 10యేళ్ల అనుభవంతో వరంగల్ రూపురేఖలను మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, డివిజన్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఉషారెడ్డి, జలేందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, సీనియన్ సిటిజన్ వాకర్స్ అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రమిస్తున్న కర్మయోగి మోదీ

మిల్స్‌కాలనీ : దేశం కోసం అలుపెరగక శ్రమిస్తున్న కర్మ యోగి ప్రధాని నరేంద్ర మోదీ అని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో ఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. కాశిబుగ్గలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ప్రజల ఆదరణ చూరగొన్న మహనీయుడు మోదీ అని కొనియాడారు. రెండుసార్లు ప్రధానిగా అవినీతి, బంధుప్రీతి మచ్చుకు కూడా కనిపించని మోదీకి మరోమారు ప్రధానమంత్రిగా అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు మోదీ అని కీర్తించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, ఆక్రమణలు, బంధుప్రీతి, స్వార్థం తొనికిసలాడేదన్నారు. అన్ని కుంభకోణాలేనని, వేలకోట్ల అవినీతి మరక లేనని ఆరోపించారు. ఈసారి కేంద్రంలో బీజేపీ వచ్చాక మామునూరు ఎయిర్‌పోర్టును పునరుద్ధరిస్తామని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసర విజయచందర్‌రెడ్డి, రత్నం సతీష్‌షా, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

మడికొండ : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్‌కు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు సమక్షంలో వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చందరాజు యాదగిరి, అన్నందాస్ అశోక్, గన్నరం కుమార్, బండి వెంకటయ్య, గడ్డం సదానందం, మునిగాల వెంకటరత్నం, మునిగాల బాబు తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు కుందూరు రాజేశ్‌రెడ్డి, మునిగాల కట్టయ్య, బొల్లికొండవినోద్, బుర్ర రాజన్‌బాబు, దువ్వ నవీన్, కొలిపాక కుమార్‌బాబు, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న బీజేపీని గద్దె దించాలి

- టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం

మహబూబాబాద్‌టౌన్, మే 4: ప్రజా సమస్యలను విస్మరించి, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ.. కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని తెలంగాణ జనసమితి (టీజేఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ నేతలు ప్రకటనలు చేస్తున్నారని, దీంతో రిజర్వేషన్లు ఉంటాయో లేదోనన్న అనుమానం కలుగుతుందని చెప్పారు. బీజేపీ పాలకులు మేలు చేయకపోగా, దేశంలో సమస్యలు సృష్టించిందని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్లను తీసుకువచ్చి అన్నదాతలకు అన్యాయం చేశారని విమర్శించారు. సమావేశంలో టీజేఎస్, టీపీజేఏసీ నేతలు అంబటి శ్రీనివాస్, మైస శ్రీనివాస్ మామిడాల సత్యనారాయణ, జావిద్, పట్టాబి లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- కొడకండ్ల మండలంలో విస్తృత ప్రచారం

కొడకండ్ల, మే 4 : కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జనగామ జిల్లా కొడకండ్ల మండలం లక్ష్మక్కపెల్లి, పెదబావితండా, బోడోని కుంటతండా, సీఎం తండా, రామన్నగూడెం, నీలిబండ తండా, మొండ్రాయి, కొడకండ్ల, హక్యాతండా, జీబీతండా, రామవరం, రామేశ్వరం, పాకాల గ్రామాల్లో స్థానిక ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం చేశారు. కొడకండ్లలో చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల, గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో పని చేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని సూచించారు. తెలంగాణ హక్కులను కాపాడేది ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ గళం పార్లమెంటులో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీల సంఖ్య అధికంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన కళ్లబొల్లి మాటలు విని ప్రజలు వారికి ఓటు వేశారని, కానీ ఆ పార్టీ ఇచ్చిన హామీలలో ఇప్పటివరకు ఎన్ని అమలు చేశారో ఆలోచించాలని ప్రజలకు సూచించారు. రైతుబంధు అందరికీ రాలేదని, మహిళలకు ఇస్తానన్న నెలకు రూ.2500, రూ.2లక్షల రుణమాఫీ, రూ.500లకు గ్యాస్ సిలిండర్, కల్యాణలక్ష్మిలో అదనంగా తులం బంగారం అమలు కాలేదన్నారు. కరెంట్ సక్రమంగా వస్తోందా..? సాగు, తాగునీరుఅందుతోందా..? అంటూ జనాలను ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు ఎందుకు వేయాలో ఆలోచించాలన్నారు. ఆ రెండు పార్టీల వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ మారేపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించేలా కృషి చేయాలని సూచించారు. కన్నతల్లిలాంటి బీఆర్ఎస్‌ను మోసం చేసిన కడియం శ్రీహరితో పాటు అరూరి రమేష్‌కు ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.


పాకాలలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

బీఆర్ఎస్‌లోకి పునరాగమనం

బీఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన పెదబావితండా గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు వాంక్డోత్ లాలూనాయక్ శనివారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి.జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ అందెయాకయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సింధే రామోసీ, నాయకులు డి.ఎ.గాంధీ నాయక్, పేరం రాము, మసురం వెంకటనారాయణ, మేటి సోమరాములు, సతీష్, ఆసిఫ్, షన్ను, దూపాటి వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

హామీలు అమలు కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలి


గన్నారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిందే..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, మే 4 : కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం, మైలారం, జత్తురాంతండా, గణేష్ కుంట తండా, రాగన్నగూడెం, మహబూబ్‌నగర్ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టంచేశారు. అందుకే పార్లమెంటులో బీఆర్ఎస్ గళం విప్పేలా గులాబీ దళం ఉండాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిందని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి సంక్షేమ కనపడిందని, కాంగ్రెస్ వచ్చాక ఆగం, అధోగతి కనిపిస్తోందని అన్నారు. రాష్ట్రాన్ని ఆగంచేసిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని సూచించారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఒక ఉద్యమకారుడికి ఇద్దరు మోసగాళ్లకు మధ్య జరుగుతున్న ఎన్నికలని గుర్తు చేశారు. తెలంగాణ కోసం గొంతెత్తి, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. మార్పు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని, కానీ రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు రూ.2500 వచ్చాయా అంటూ.. ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా రుణమాఫీ పేరిట రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఎందుకు ఓటు వెయ్యాలో చెప్పకుండా దేవుడిపై ఒట్లు వేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.

కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాల్సిన అవసరం ఉందని ఎర్రబెల్లి పేర్కొన్నారు. బీజేపీలో చేరిన అరూరి రమేష్ సైతం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని, వీరికి ఓటుతోనే సమాధానం చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్నల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం, మోటార్లు కాలడం మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇందు కోసం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్‌ల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. ప్రజలను అమాయకులను చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రంగు కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, బిల్లా సుధీర్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేయకుంటే మళ్లీ ఓట్లు అడగం


కాజీపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కడియం కావ్య

- కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- కాజీపేటలో కడియం కావ్య ఇంటింటి ప్రచారం

కాజీపేట, మే 4 : 'కాజీపేటను అభివృద్ధి చేయకుంటే మళ్లీ ఎన్నికల్లో ఓట్లే అడగను.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి' అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కాజీపేట అభివృద్ధిని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ పార్టీ కాజీపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాజీపేట మీడియా పాయింట్‌లో శనివారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడారు.

రైల్వేపరంగా సికింద్రాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యమైన కాజీపేటను గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాజీపేటలో బస్టాండ్, చౌరస్తా మోడల్ జంక్షన్, ఇంటర్, డిగ్రీ కళాశాలలను నిర్మించి తీరుతామన్నారు. మతతత్వాన్ని రెచ్చగొట్టే బీజేపీకి, కుటుంబపాలనలో భూ కబ్జాలకు పాల్పడిన బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టాలన్నారు. రోడ్‌షోల పేరిట ప్రచారం పాల్గొంటున్న కేసీఆర్‌కు ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలో రూ.30 కోట్లు నిధులు విడుదల చేశారన్నారు. రాబోయే రోజుల్లో కాజీపేట అభివృద్ధి పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని చెప్పారు. శనివారం కాజీపేటలో జరుగనున్న కడియం కావ్య ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు ఎలకంటి రాములు, జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీరజాలీ, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, నాయకులు ఎండీ అంకూస్, పాలడుగుల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కావ్య ఇంటింటి ప్రచారం

వరంగల్ ఎంపీగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కడియం కావ్య శనివారం ఉదయం కాజీపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాజీపేట 47, 62, 63వ డివిజన్‌లలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి కడియం కావ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో నాయకులు సందెల విజయ్, మేరుగు రాజయ్య, బైరబోయిని రమేశ్, సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీను, కాసర్ల నగేశ్, ఎండీ అంకూస్, షేక్ అజ్గర్, పోగుల సంతోష్, మేకల ఉపేందర్, పసునూరి మనోహర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధికి కృషి

- వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య

మడికొండ, మే 4 : హైదరాబాద్‌కు దీటుగా వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. మడికొండలోని ఆర్ఎస్ఆర్ గార్డెన్స్‌లో శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన కాజీపేట మండల బూత్ కమిటీల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి కడియం కావ్య పాల్గొని మాటాడారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుతోపాటు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయిస్తానన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధిరంగాల్లో వరంగల్ నగరాన్ని ఎడ్యుకేషన్ హబ్, ఐటీ హబ్, ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. మడికొండ శివారులోని డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషిచేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని, అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను రద్దు చేయాలంటున్న బీజేపీని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

అలాగే బీజేపీ నుంచి దేశానికి విముక్తి కలగాలంటే రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతోనే సాధ్యమవుతుందని కావ్య తెలిపారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ భూకబ్జాలు అందరికీ తెలిసినవేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవిందర్‌రావు, దొమ్మాటి సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సారంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడపాల రఘుచందర్, నాయకులు వస్కుల శంకర్, కుర్ల మోహన్, బిల్ల రవిందర్, భైరి లింగమూర్తి, గుర్రం జ్యోతిఅమర్‌నాథ్, వస్కుల నాగరాజ్, వస్కుల భాస్కర్, రజినీకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదలైన.. ఇంటి నుంచే ఓటు

- వరంగల్ లోక్‌సభ స్థానంలో 1,806 మంది దరఖాస్తు
- 121 మంది ఓటు హక్కు వినియోగం


నడికుడ మండలం చర్లపల్లిలో ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

హనుమకొండ, మే 4 (ఆంధ్రజ్యోతి) : వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లో వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటి నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకోవడం శుక్రవారం నుంచి ప్రారంభమైంది. హనుమకొండ లోక్‌సభ నియోజకవర్గంలో శుక్రవారం 121 మంది తమ ఓటు హక్కును ఇంటి నుంచి వినియోగించుకున్నారు. పోలింగ్ అధికారులు శుక్రవారం నుంచి 85 యేళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి మించి వైకల్యం కలిగిన దివ్యాంగుల ఇంటి వద్దకే అధికారులు వెళ్లి ఓట్లు వేయిస్తున్నారు. వృద్ధులు, ఇందు కోసం అధికార యంత్రాంగం అన్నిఏర్పాట్లు చేసింది. అవసరమైన సిబ్బందిని నియమించింది. ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ మేరకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి.

కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు మాతృవియోగం

● నేడు హన్మకొండలో అంత్యక్రియలు

మహబూబాబాద్ టౌన్, మే 4 : కేంద్ర మాజీమంత్రి, మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తల్లి లక్ష్మీబాయి (100) శనివారం కన్నుమూశారు. ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీబాయి కొన్నేళ్లుగా హన్మకొండ టీచర్స్ కాలనీలోని తన కుమారుడి ఇంట్లో ఉంటుంది. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్‌లోని ఓ ప్రైవేట్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. తల్లి మృతివార్త తెలుసుకున్న పోరిక బలరాంనాయక్ కొత్తగూడెం బహిరంగసభను ముగించుకుని హుటాహుటిన వరంగల్‌కు చేరుకున్నారు. కాగా, హన్మకొండ టీచర్స్ కాలనీలో ఆదివారం లక్ష్మీబాయి అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబసభ్యులు తెలిపారు. లక్ష్మీబాయి మృతికి పలువురు సంతాపం తెలిపారు.

లక్ష్మీబాయి మృతికి సీఎం సంతాపం..

హైదరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి లక్ష్మీబాయి మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సీఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్నా రమణ రాజీనామా



మాట్లాడుతున్న రమణ

మహబూబాబాద్ టౌన్, మే 4 : భారత రాష్ట్రసమితి (బీఆర్ఎస్) ప్రాథమిక సభ్యత్వానికి డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్నా రమణ రాజీనామా చేశారు. తన లేఖను జిల్లా అధ్యక్షురాలు, మానుకోట ఎంపీ మాలోతు కవితకు పంపించారు. మహబూబాబాద్ పట్టణంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. తాను 2014లో బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని చెప్పారు. 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి డోర్నకల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సత్యవతిరాథోడ్ గెలుపుకోసం పని చేయాలని, అందుకు మాజీ మంత్రులు హరీ‌ష్‌రావు, కడియం శ్రీహరి తనకు ఎమ్మెల్సీ ఇచ్చేందుకు అంగీకరించి మాజీ సీఎం కేసీఆర్‌తో మాట్లాడించారని చెప్పారు. దీంతో ఆ ఎన్నికల ప్రచారంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన కొంత నగదును సమకూర్చానని పేర్కొన్నారు. ఆ తర్వాత హరీ‌ష్‌రావు చుట్టూ తిరిగి మొర పెట్టుకున్నప్పటికి ఫలితం లేకపోయిందన్నారు. తనను మానసిక ఆవేదనకు గురి చేసినందున బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, డోర్నకల్ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, అనుచరులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు డీవై.గిరి, గొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

కురవి, మే 4 : సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్, మతతత్వ బీజేపీలను ఓడించాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్డీ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని బంచరాయితండాలో శనివారం ప్రచారంనిర్వహించారు. ఎన్డీ డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న, ఎస్‌కె.బాబన్న, సామ పాపయ్య, రూప్లా, దేవేందర్, పాప్ల, సునీత, భీమా, అనసూర్య పాల్గొన్నారు.

పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలి

● ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్



మహబూబాబాద్ నుంచి వీసీ నిర్వహిస్తున్న జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్

మహబూబాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లపై నివేదికలు అందజేయాలని మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ రచిత్‌రాజ్ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మానుకోట పార్లమెంటరీ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌తో కలిసి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ ఎన్నికల అధికారులు ఎన్నికల నివేదికలను తయారు చేసి, పంపించాలని చెప్పారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాలు పాటిస్తూ.. నేటి నుంచి జరగబోయే హోం ఓటింగ్ సజావుగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ పార్లమెంటరీ పరిధిలో 85 సంవత్సరాలకు పైబడిన ఓటర్లు 679 మంది, పీడబ్ల్యూడీ ఓటర్లు 718 మంది ఉన్నారని మొత్తం హోం ఓటింగ్‌కు 1397 మంది ఓటర్లకు ఈనెల 5 నుంచి హోం ఓటింగ్ నిర్వహించేందుకు కార్యాచరణ పూర్తయిందన్నారు. మొత్తం 106 రూట్లలో 105 టీంలతో హోం ఓటింగ్ నిర్వహించనున్నట్లు జిల్లాఎన్నికల అధికారి తెలిపారు. ఈ వీసీలో మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు, సాంఘీక సంక్షేమ శాఖ అధికారి బాలరాజు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్‌కుమార్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేసి తీరుతాం

● పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



వడ్డెకొత్తపల్లిలో మాట్లాడుతున్న ఝాన్సీ రెడ్డి

పెద్దవంగర, మే 4 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు వడ్డెకొత్తపల్లి, పోచారం, అవుతపురం, పోచంపల్లి గంట్లకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుపేద మహిళలకు ఏడాదికి రూ.1లక్ష అందిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో పేదలకు చేసిందేమిలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపిస్తాయని పేర్కొన్నారు. బూత్‌స్థాయి నుంచి పటిష్టం చేస్తూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవబోతున్నామని, పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్పన రాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రవీణ్‌రావు, హమ్యానాయక్, విజయ్‌పాల్‌రెడ్డి, మురళిగౌడ్, ముత్యాల పూర్ణచందర్, కుమార స్వామి, వెంకన్న, సుధాకర్, రవి, శ్రీనివాస్, ఉపేందర్, రవీందర్ రెడ్డి, సీతారామ్‌నాయక్, జాని, హరికృష్ణ, వేణు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

డోలి కుటుంబసభ్యులకు కోదండరామ్ పరామర్శ



ఎల్లమ్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కోదండరామ్

మహబూబాబాద్ టౌన్, మే 4 : జిల్లా కేంద్రంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్య నారాయణ, మునిసిపల్ మాజీ కౌన్సి లర్ డోలి లింగుబాబును శనివారం పలువురు పరామర్శించారు. డోలి సత్య నారాయణ, లింగుబాబు తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడుప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్రప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, టీపీజేఏసీ రాష్ట్ర కో-కన్వీనర్ మైస శ్రీనివాస్, పట్టాభి లక్ష్మయ్య మాను కోటలో ఎల్లమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రమాదవ శాత్తు ఇల్లు దగ్ధం

గంగారం, మే 4 : పెద్దెల్లాపురంలో శనివారం ప్రమాదవశాత్తు బొమ్మగాని వెంకన్న ఇల్లు దగ్ధమైంది. శనివారం ఏకాదశి సందర్భంగా వెంకన్న ఇంట్లో పూజలు చేశారు. దీపారాధన తర్వాత తన పిల్లలకు అనారోగ్యంగా ఉండటంతో వైద్యశాలకు బయలుదేరి వెళ్లిపోయారు. అదే సమయంలో ఇంట్లో పరదాలకు నిప్పటుకుని సామాన్లు కాలిపోయాయి. మంటలు చెలరేగుతుండగా చుట్టుపక్కల వారు వచ్చి మంటలను అదుపు చేశారు. దీంతో వెంకన్నకు సుమారు రూ.లక్ష మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు తెలిపారు. వెంకన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కావడంతో అతని కుటుంబాన్ని ఆదుకోవాలని మండల నాయకులు జున్ను అశోక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

'కార్పొరేట్ శక్తులకు ఖనిజ సంపద'

బయ్యారం, మే 4 : ప్రజాస్వామిక హక్కులను అణచివేస్తూ ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం దేశంలోని ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే చట్ట సవరణలు తీసుకొచ్చిందని సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య ఆరోపించారు. బయ్యారం మండలం రాయికుంట, వరదయ్య పోడు సమీప ప్రాంతాల్లోని ఉపాధి పని ప్రదేశాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చేదిన్ మంచి రోజులు వస్తాయిన చేప్తూ అరిచేతులో వైకుంఠం చూపెట్టిన చందంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తుందని విమర్శించారు. పౌర ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడే సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఎంపీ అభ్యర్థి మోకాళ్ల మురళీక్రిష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బయ్యారం మండల ఎన్డీఎల్సీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, నాయకులు నాగేశరరావు, రమణారెడ్డి, వెంకన్న, గణేష్, రాజేశ్వరి, నర్సమ్మ, భారతమ్మ, లక్ష్మీ, సీతారాములుప పాల్గొన్నారు.



ఉపాధి పని ప్రదేశంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీ నేతలు

పోలీసుల తనిఖీల్లో రూ.లక్షా 53 వేల స్వాధీనం



కొత్తగూడలో పోలీసులు స్వాధీనం చేసుకున్న డబ్బులు

కొత్తగూడ, మే4 : మండలంలో శనివారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.లక్ష 53 వేలు స్వాధీనం చేసుకున్నారు. గూడూరు సీఐ బాబురావు ఆధ్వర్యంలో కొత్తగూడ ఎస్సై దిలీప్, గూడూరు-2వ ఎస్సై విశ్వతేజ తమ సిబ్బందితో గాదె వాగువద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకువస్తున్న భువనగిరికి చెం దిన వ్యక్తి నుంచి రూ.93 వేలు, కొత్తగూడ మండలం దుర్గారం గ్రామానికి చెందిన మరోవ్యక్తి నుంచి రూ.60 వేలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ములుగు కలెక్ట్ గ్రీవెన్స్‌కు పంపించినట్టు ఎస్సై దిలీప్ తెలిపారు.

విద్యుదాఘాతంతో బాలుడు మృతి



నీలారపు అఖిల్ (ఫైల్)

కురవి, మే 4 : మండలంలోని కందికొండ గ్రామానికి చెందిన నీలారపు అఖిల్ (15) విద్యుత్‌షాక్‌తో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి 9 గంటల సమయంలో సీలింగ్ ఫ్యాన్ తిరగక పోవడంతో దాన్ని చేతితో కదలించేందుకు అఖిల్ ప్రయత్నించాడు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అందరితో కలుపుగోలుగా ఉం టూ ఇటీవల పదోతరగతి పరీక్షల్లో పాసైన అఖిల్ మృతి చెందడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

కురవి, మే 4 : సానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్యాల, సాదుతండా, దాన్య తండా, చోక్లతండా, రేగడితండాల్లో గుడుంబా స్థావరాలపై శనివారం రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై గోపిల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటుసారాను పెద్దమొత్తంలో ధ్వంసం చేసి లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాటుసారా తయారు చేస్తే పీడీయాక్టు పెడతామని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలన్నారు.

ఫోన్ మాట్లాడుతూ ఖాతాలో డబ్బు చోరీ

తొర్రూరు, మే 4 : డివిజన్ కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి ఫోన్ నుంచి మరొకరితో ఫోన్ మాట్లాడినట్లు నటిస్తూ.. డబ్బులు చోరీ అయిన సంఘటన శుక్రవారం రాత్రి తొర్రూరులో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం. నారాయణ అనే వ్యక్తి ఎలక్ట్రికల్ ఐరన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తి తాను సామాను కొనుగోలు చేస్తానని నీ ఫోన్‌పే నుంచి మా తమ్ముడి ఖాతాకు ఒక రూపాయి పంపే క్రమంలో పిన్ నంబర్ గ్రహించి వెంటనే తన ఫోన్ స్విచాఫ్ అయిందని, కాల్ చేసుకుంటానని ఫోన్ తీసుకుని అతని బ్యాంకు ఖాతాకు రూ.90వేలు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడని తెలిపారు. అతడు వెళ్లిన తర్వాత గుర్తించిన బాధితుడు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయినట్లుయితే నేరుగా టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేసినట్లయితే ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా కావని, బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులతో విచారణ చేపట్టవచ్చన్నారు. నారాయణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆయిల్‌పామ్ తోటలతో అధిక లాభాలు

నెల్లికుదురు, మే4 : ఆయిల్ పామ్ తోటలతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. నెల్లికుదురు, రామన్నగూడెం, ఆలేరు గ్రామాలలో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఆయిల్ పామ్ తోటలను రక్షించుకోవాలన్నారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు, కలుపు నివారణ వాడకంలో మెలుకవలు పాటిస్తేఅధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి రాకేష్, ఆయిల్‌ఫెడ్ అధికారులు రాములు, ప్రశాంత్, నర్సింహరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన



డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తొర్రూరు, మే4 : ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల బకాయిలు, ఇతర అలవెన్సులు చెల్లించాలని కోరుతూ శనివారం తొర్రూరు ఆర్టీసీ డిపో ఎదుట భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ నాయకుడు జె.వై.గిరి మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు చెల్లించాల్సిన బాండ్ డబ్బులు, ఇతర బకాయిలు, అలవెన్సులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎం.కె.రావు, ఎం.కె.స్వామి, శ్రీహరి, యాకూబ్ రెడ్డి, కెఎస్.నారాయణ, యాకయ్య, శ్రీకాంత్, శ్రీమతి పాల్గొన్నారు.

ఎర్త్ రాడ్డును తప్పనిసరిగా వాడాలి : డీఈ

గూడూరు, మే 4 : ప్రాణాలను పణ్ణంగా పెట్టి విధులు నిర్వహించే సిబ్బంది క్షేమంగా ఉండాలంటే ఎర్త్ రాడ్డును తప్పనిసరిగా వాడాలని మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీర్ పి.విజయ్‌కుమార్ అన్నారు. గూడూరు కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్లో విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ఏడీఈ కవిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూవిద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. సిబ్బంది తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ కూడ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వినియోగదారులు సర్వీస్ వైర్లు,మోటార్లు, ఇతర పరికరాలు నాణ్యమైనవి ఉపయోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు విధిగా మోటార్లకు ఎర్త్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ పొదుపుగా వాడాలని చెప్పారు. ఏఈలు ప్రణీత్, అమ్ములు, సురేష్, ప్రవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యసేవల్లో సిబ్బంది నిర్లక్ష్యం వద్దు : డీఎంహెచ్‌వో

గార్ల మే 4 : వేసవి కాలంలో రోగులకు వైద్యసేవలు అందించడంలో సిబ్బంది అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతిబాయి హెచ్చరించారు. శనివారం మండలంలోని ముక్కనూరు పీహెచ్‌సీ ఆసుపత్రిని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే సిబ్బంది హాజరు పట్టిక, వారు రోజు పనుల వివరాల రికార్డులను క్షుణంగా పరిశీలించారు. అదే విధంగా పలువార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు వద్దకు వెళ్లి, వారికి అందుతున్న వైద్యసేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ కార్యక్రమాలను నూరుశాతం అమ లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా గ్రామాల్లో అమలు జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పని ప్రదేశంలో వైద్యసిబ్బంది ఓఆర్ఎస్ పాకెట్లును అవసరాన్ని బట్టి అందుబాటులో ఉంచాలన్నారు. డాక్టర్ పృథ్వీ, సిబ్బంది శ్రీదేవి, పద్మ, బుచ్చమ్మ, కావేటి మంగమ్మ, మహేందర్ రెడ్డి, ఇస్మాయిల్, రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పెద్దవంగరలో హోం ఓటింగ్ భాగంగా ఓటు వేస్తున్న దివ్యాంగుడు

పెద్దవంగరలో ముగిసిన హోం ఓటింగ్

పెద్దవంగర, మే 4 : మండల వ్యాప్తంగా శనివారం పార్లమెంట్ ఎన్నికల హోం ఓటింగ్ పూర్తైంది. పెద్దవంగర మండల పరిధిలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం హోంఓటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని వయోవృద్ధులు, దివ్యాంగులు మొత్తం 37 మందిని గుర్తించగా, వారిలో 33 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారు. అనంతరం బ్యాలట్ బ్యాక్సులను ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. పీవో వేముల శేఖర్, ఏపీవో శివప్రసాద్, ఎల్లస్వామి, పోలీసు సిబ్బంది కోయ్యాడ సురేష్ పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయలేని వారి కోసం ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం



ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రంను ప్రారంభిస్తున్న టౌన్ సీఐ దేవేందర్

మహబూబాబాద్ రూరల్, మే 4 : మానుకోట బస్టాండ్‌లో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఆ చలివేంద్రాన్ని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజాసేవలో పోలీసులు కూడ భాగస్వాములై ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్‌లో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డిపో మేనేజర్ శివప్రసాద్, ఎస్సై ఉపేందర్, ఆర్టీసీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి'

మహబూబాబాద్ రూరల్, మే 4 : పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కోశాధికారి ఉమేష్ ఒక ప్రకటనలో కోరారు. మహబూబాబాద్ జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ప్రతీ ఒక్కరు పార్లమెంట్ ఎన్నికల్లో ఆయా బూత్‌లకు వచ్చే ఓటర్లకు తాగునీరు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించడంలో నిమగ్నమవుతారని చెప్పారు. వారివారి గ్రామాలకు వెళ్లి ఓటువేసే అవకాశం లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పంచాయతీ కార్యదర్శులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారని, ఈ ఎన్నికల్లో కూడ ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని కోరారు.

'రాజ్యాంగాన్ని రక్షించే ఏకైక పార్టీ బీఎస్పీయే'

నెహ్రూసెంటర్, మే 4 :భారత రాజ్యాంగాన్ని రక్షించే ఏకైక పార్టీ బీఎస్పీయేనని ఆ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్ మంథాపురం బాలయ్య అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి బీజేపీలోకి వెళ్తున్నారని వీరిని గెలిపిస్తే రాజ్యాంగను మార్చే పార్టీ బీజేపీకి వేసినట్లేనని అన్నారు. బీజేపీ మానవ హక్కులను హరించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించి, తమ పార్టీ అభ్యర్థి కోనేటి సుజాతను అధిక మెజార్టీతో గెలిపించి బహుజన వాదాన్ని బలపరచి భారత రాజ్యాంగాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ దార్ల శివరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ ఎల్.విజయ్‌కాంత్, అధ్యక్షుడు ఈసంపల్లి ఉపేందర్, తగరం నాగన్న, ఎడ్ల శ్రీను, ఐతం ఉపేందర్, తప్పెట్ల చాణక్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం'



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

డోర్నకల్, మే 4 : కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాల సుమీర్‌చంద్‌జైన్, మునిసిపల్ వైస్ చైర్మన్ కె.కోటిలింగం అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు కోసం శనివారం మునిసిపల్ కేంద్రంలోని 11వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మధ్య తరగతి, నిరుపేదల సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సుధాకర్, వెంకన్న, యాకేష్, మల్లేశం, విజయ్, గోపి, రెడ్డబోయిన శంకర్, సకినాల వెంకన్న, ఉపేందర్, వీరభద్రం పాల్గొన్నారు.

కావ్య గెలుపు కోరుతూ ప్రచారం

తొర్రూరు, మే 4 : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ శనివారం డివిజన్ కేంద్రంతో పాటు పట్టణ శివారు తండాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దింపేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ బీఆర్ఎస్‌తో అంతర్గతంగా కుమ్మక్కై తెలంగాణలో సీట్లు సాధించాలని చూస్తుందన్నారు. రాష్ట్ర విభజన చట్టం హామీలను నెరవేర్చాలంటే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిందేనని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు జాటోత్ రమేష్, బీకూ, యుగంధర్, వీరన్న, రాజేందర్, సురేందర్ పాల్గొన్నారు.

ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్‌లో సాధారణ ఎన్నికల పరిశీలకుడు రచిత్‌రాజ్ సమక్షంలో.. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలోని డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 261 పోలింగ్ బూత్‌లకు సంబంధించి 661 బ్యాలెట్ యూనిట్లు, 330 కంట్రోల్ యూనిట్లు, 366 వీవీ ప్యాంట్‌లను, మహబూబాబాద్‌లోని 287 పోలింగ్ బూత్‌లకు 717 బ్యాలెట్ యూనిట్లు, 358 కంట్రోల్ యూనిట్లు, 396 వీవీ ప్యాంట్లు ఆన్‌లైన్ ద్వారా ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ చేసినట్లు వివరించారు.

నర్సంపేట నియోజకవర్గంలో 283 పోలింగ్ బూత్‌లకు 707 బ్యాలెట్ యూనిట్లు, 353 కంట్రోల్ యూనిట్లు, 396 వీవీ ప్యాట్లు, ములుగులోని 307 పోలింగ్ బూత్‌లకు 768 బ్యాలెట్ యూనిట్లు, 384 కంట్రోల్ యూనిట్లు, 430 వీవీ ప్యాట్లు, పినపాకలోని 250 పోలింగ్ బూత్‌లకు 624 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 350 వీవీ ప్యాట్లు, ఇల్లందులోని 242 పోలింగ్ బూత్‌లకు 604 బ్యాలెట్ యూనిట్లు, 602 కంట్రోల్ యూనిట్లు, 338 వీవీ ప్యాట్లు, భద్రాచలంలోని 176 పోలింగ్ బూత్‌లకు 450 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు మొత్తం 125 శాతం వీవీ ప్యాట్లు మొత్తంగా 140 శాతం ఆన్‌లైన్ ద్వారా ర్యాండమైజేషన్ జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విజయసంకల్ప సభను సక్సెస్ చేయాలి

తొర్రూరు, మే 4 : ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన పార్టీ రూరల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికి బీజేపీ పేరుతో ప్రచారం నిర్వహించి వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు కస్తూరి పులేందర్, రచ్చ కుమార్, గట్టు రాంబాబు, సురేష్, యాకన్న, బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

డోర్నకల్ : గత పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం దేశంలో ఎన్నో అభివృద్ధి పథకాలనుప్రవేశపెట్టిందని, మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ డోర్నకల్ పట్టణాధ్యక్షుడు దేవాసింగ్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపు కోరుతూ.. డోర్నకల్ మునిసిపల్ కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీ, సిగ్నల్‌తండాల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జయరాజ్, నాగేష్, వెంకన్న, రమేష్, వీరభద్రం, సతీష్, జలీల్ పాల్గొన్నారు.

● మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ గెలుపు కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, జిల్లాప్రధాన కార్యదర్శి మోసంగి మురళి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బెస్తబజారు, హన్మంతునిగడ్డలో శనివారం బీజేపీ అభ్యర్థి గెలుపును కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పల్లె సందీప్, శ్రీధర్, అల్వాల శ్రీనివాస్, పవన్, సిరికొండ సురేష్, డోలి గణేష్, సుధాకర్, సాయి, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు

దివ్యాంగులు, వయోవృద్ధులకు హోం ఓటింగ్

● జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి

మహబూబాబాద్ రూరల్, మే4 : పార్లమెంట్ ఎన్నికల్లో దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఫాం-12డీ ప్రకారం.. దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఇంటి నుంచే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మే 5న కురవి, సీరోలు, డోర్నకల్, గూడూరు, మహబూబాబాద్, నెల్లికుదురు, దంతాలపల్లి మండలాలు, మే 6న మరిపెడ, దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాల్లో హోం ఓటింగ్ కొరకు రూట్ మ్యాప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వయోవృద్ధులు 374 మంది, దివ్యాంగులు 380 మంది ఉన్నారని, వీరందరు ఇంటివద్ద నుంచే ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్

వెంకటాపురం (నూగూరు), మే 4: ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆట్లూరి రఘురాం, జాడి లక్ష్మీ, త్రినాథ్, లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్‌గా స్వామి



గూడూరు, మే 4 : మహబూబాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటర్‌గా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి శనివారం ఎన్నికయ్యారు. ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ కత్తి వెంకటస్వామి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్, జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో మహబూబాబాద్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కోఆర్డినేటర్‌గా ఎన్నికైనట్లు కత్తి స్వామి చెప్పారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

'బలరాంనాయక్ గెలుపు ఖాయం'

గూడూరు, మే 4 : మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయమని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి అన్నారు. గూడూరు మండలం లైన్‌తండా, ఒంపుతండా, మర్రిమిట్ట గ్రామాల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, సొసైటీ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, కన్నబోయిన వెంకన్న, చల్లా వెంకట్‌రెడ్డి, మందుల సారయ్య, పెసరు శివ, కట్ల విష్ణు, హెచ్.శివ, సంపత్, రమేష్, పూర్ణచందర్, మంజా, రమేష్, మహేష్, వీరేష్, వినోద్, రవి పాల్గొన్నారు

వినియోగదారులకు అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ ఎస్ఈ నరేష్

కేసముద్రం, మే 4 : విద్యుత్ భద్రత సూత్రాలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని మహబూబాబాద్ ఎస్ఈ జనగాం నరేష్ అన్నారు. కేసముద్రం గణపతి ఫంక్షన్‌హాల్‌లో శనివారం విద్యుత్ భద్రత, పొదుపు వారోత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేని వ్యక్తులు విద్యుత్ లైనుపై పనులు చేయవద్దని, తెగిపడిన తీగలపై సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డీఈ పి.విజయ్‌కుమార్, ఏడీఈ శ్రీనివాసులు, ఏఈలు కె.రాజు, శశిధర్, సబ్ ఇంజనీర్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.